[2023] .4 ఎస్.సి.ఆర్. 239

అతుల్ భాయ్ విఠల్ భాయ్ భండారీ

వర్సెస్

గుజరాత్ రాష్ట్రం

[క్రిమినల్ అప్పీల్ నెం.1390 ఆఫ్ 2023]

మే 04, 2023

[అజయ్ రస్తోగి మరియు అహసనుద్దిన్ అమానుల్లా, జె. జె]

బెయిల్ : మంజూరు - అప్పీలుదారు, వ్యవస్థీకృత నేర సిండికేటు నడుపుతూ ప్రజలను బెదిరిస్తూ భూకబ్జాలు చేస్తు, బలవంతంగా డబ్బులు తీసుకుంటున్న ప్రధాన నిందితుడు నెం.1 తో కలిసి భాదితుడ్ని బెదిరించి, దౌర్జన్యం చేసారు – నిందితుడు నెం.1 పై 59 కేసులు నమోదయినాయి - అప్పీలు దారుపై మరియు ఇతరులపై 2015 చట్టం మరియు శిక్షా స్మృతి క్రింద వేరలతో కూడిన ఎఫ్.ఐ.ఆర్ నమోదైంది. నేర విచారణ సమయంలో అప్పీలుదారు బెయిల్ మంజూరు దరఖాస్తు పెట్టుకున్నాడు - హైకోర్టు తిరస్కరించింది - అప్పీల్ పై, అభిప్రాయపడిన - వివేచనాన్ని ఎవేకవంతముగా వినియోగించాలి – అప్పీలుదారు యొక్క పాత్రను దృష్టిలో ఉంచుకొని అతనికి అనుకూలంగా వివేచనాన్ని ప్రదర్శించలేము - మొత్తం చార్జిషీటు దాఖలైన12 మంది ముద్దాయిల్లో, ఆరుగురు సహ నిందితులకు బెయిల్ తిరస్కరించారు, ఐదుగురు నిందితులు ఉపేక్షబెయిల్ యొక్క ప్రయోజనం పొందారు, ఒక్కరు మాత్రం సాధారణ బెయిల్ పొందారు, అందువల్ల, జోక్యం అవసరం లేదు - సాక్ష్యుల వాంగ్మూలాలు మరియు ఆరోపణలన్నీ క్షణ్ణంగా పరిశీలించాక - ఆ కారణం వల్ల, అప్పీలుదారు బెయిల్ మంజూరు అభ్యర్థనను తిరస్కరించటమైనది - అయినప్పటికీ, రాష్ట్రం తరపున చెప్పిన

వాదనల ప్రకారం, రక్షిత సాక్ష్యల యొక్క వాంగ్మూలాలు నమోదు చేయటం పూర్తి అయిన తర్వాత, అప్పీలుదారు తమ బెయిల్ మంజూరు అభ్యర్థనను పునరుద్దించుకునే స్వేచ్ఛను కల్పిస్తున్నాము - గుజరాత్ ఉగ్రవాద నియంత్రణ మరియు వ్యవస్థీకృత నేర చట్టం 2015, - సెక్షన్లు 3(1), 3(2), 3(3), 3(4) మరియు 3(5) మరియు 4 – శిక్షాస్మృతి 1860 – సెక్షన్లు 384, 385, 386, 387, 506(1), 506(2), 507, 201, 120 – బి.

విలాస్ పాండురంగ్ పవార్ వర్సెస్ మహారాష్ట్ర రాష్ట్రం (2012) 8 ఎస్.సి.సి. 795 : [2012] 8 ఎస్.సి.ఆర్ 270 – ఆధారపడినగుజరాత్ రాష్ట్రం వర్సెస్ సందీప్ ఓంప్రకాష్ గుప్తా, 2012 ఎస్.సి.సి. ఆన్లైన్ యస్. సి.1727;

మహారాష్ట్ర రాష్ట్రం వర్సెస్ శివ ఎలియాస్ శివాజీ రామాజీ సోనావానె (2015) 14 ఎస్.సి.సి 272: (2015) 9 ఎస్.సి.ఆర్ 211;

గుణకంటి నరసింహులు వర్సెస్ పబ్లిక్(ప్రాసిక్యూటర్ (1978) : ఎన్.సి.సి 240 :(1978) 2 యస్.సీ.ఆర్ 371; నిరంజన్ నింగ్ వర్సెస్ ప్రభాకర్ రాజారాం ఖరోటే (1980) 2 SCC 559 : (1980) 3 ఎన్.సీ.ఆర్ 15 ; రమేష్ భవన్ రాథోడ్ వర్సెస్ విషన్ భాయ్ హీరాభాయ్ మఖవాన (కోలి) (2021) 6 ఎన్.సి.సి 230 - నిర్దేశింపబడిన.

<u>నిర్దేశింపబడిన కోర్టు తీర్పులు</u>

(2015) ఎన్.సి.ఆర్. 211నిర్దేశింపబడిన పేరా 5

(1978) 2 ఎన్.సి.ఆర్. 371నిర్దేశింపబడిన పేరా 9

(1980) 3 ఎన్.సి.ఆర్. 15 నిర్దేశింపబడిన పేరా 10

(2012) 8 ఎన్.సి.ఆర్. 270 నిర్దేశింపబడిన పేరా 11

(2021) 6 ఎన్.సి.ఆర్ 230 నిర్దేశింపబడిన పేరా 12

నేర అప్పీలు అధికార పరిధి : క్రిమినల్ అప్పీలు నెం 1390 ఆఫ్ 2023.

సీ ఆర్ఎం.ఏ.నెం. 22475 ఆఫ్ 2021 లోని గుజారాత్ హైకోర్టు, అహ్మదాబాద్ ది.07.09.2022 నాటి తీర్పు మరియు ఉత్తర్వు నుండి.

మణందర్ సింగ్, కుమారి నిత్య రామకృష్ణన్, సీనియర్ న్యాయవాదులు, ఈ.సి. ఆగ్రావాలా, సునీల్ ముర్కా, అంకుర్ సైగల్, గున్నం వెంకటేశ్వరరావు, కుమారి ఎన్. లక్ష్మి అయ్యర్, కుమారి అన్వేష పాది, ప్రథుమన్ గోహిల్, శ్రీమతి తరుణ సింగ్ గోహిల్, కూమారి రణుపురోహిత్, ఆలపాట సాహిత్యక్రిష్ణ, కుమారి నిధి మట్టల్, అప్పీలుదారు తరపు న్యాయవాదులు.

ఎస్. వి. రాజు, అదనపు పోలిసిటర్ జనరల్, కుమారి స్వాతి ఘడియాల్, కుమారి దేవయాని భట్ , ప్రవీణ్ కుమార్ సింగ్, ప్రతివాది తరపు న్యాయవాదులు.

కోర్టు తీర్పును వెల్లడించినది.....

అహసనుద్దిన్ అహమదుల్లా . జె.

అప్పీలు చేయుటకు . అనుమతి మంజూరు చేయటమైనది .

2. ప్రస్తుత అప్పీలు అహ్మదాబాద్ లోని గుజరాత్ హైకోర్టు (ఇక ముందు' హైకోర్టు' గా పిలువబడుతుంది) యొక్క నేర వివిధ దరఖాస్తు (క్రిమినల్ మిసిలేనియన్ అప్లికేషన్) నెం.22475 ఆఫ్ 2021 లోని ది.07.09.2022నాటి తుది తీర్పు మరియు ఉత్తర్వు (ఇక ముందు ఆక్షేపించిన తీర్పుగా పిలువబడుతుంది) అప్పీలుదారు బెయిల్ మంజూరు కోసం ప్రార్థిస్తూ పెట్టుకున్న దరఖాస్తు కొట్టి వేయటాన్ని సవాలు చేస్తూ దాఖలు చేయటమైనది.

వాస్తవిక పట్టకం

3. గుజరాత్ రాష్ట్రం, జామ్ నగర్, 'ఎ' డివిజన్ పోలీసు స్టేషన్ అప్పీలుదారుతో పాటు ఇతరులపై, నిందితులుగాగుజరాత్ ఉగ్రవాద నియంత్రణ మరియువ్యవస్థీకృత నేరచట్టం, 2015 లోని 3(1), 3(2),3(3), 3(4) మరియు 3(5) మరియు 4 (ఇకముందు – "జిసిటి ఓసీ" గా పిలువబడుతుంది), వీటితో పాటుగా శిక్షాస్మృతి, 1860 లోని సెక్షన్లు 384,385,386, 387, 506(1), 506(2), 507, 201, 120-బి (ఇకముందు ఐపీసీగా పిలువబడుతుంది) ప్రకారం ఎఫ్.ఐ.ఆర్ సి.ఆర్. నెం.II - 11202008202186 ఆఫ్ 2020 నమోదైంది. వ్యవస్థీకృత నేర సిండికేటు నడుపుతున్న ప్రధాన నిందితుడు నెం.1 జయసుఖ్ ఎలియాస్ జయేష్ ముల్జీభాయ్ రన్ పారా (ప్రటేశ్) బలవంతముగా డబ్బులు తీసుకోవటం, ప్రజానీకాన్ని బెదిరించి భూ-కబ్జాలు చేయటం వంటి అభియోగలున్నతని తో పాటుగా భాదితుడ్ని దౌర్జన్యం మరియు బెదిరిస్తున్నాడంటూ, అప్పీలు దారుని నిందితుడు నెం.4గా చూపిస్తూ ఎఫ్.ఐ.ఆర్నమోదైంది. ఎఫ్.ఐ.ఆర్ లోని వివరాల ప్రకారం నిందితుడు నెం.1 పై 59 కేసులు నమోదయ్యాయి. బాధితుడ్ని మరియు సంబంధిత సాక్ష్యలను, సర్వే నెం. 961 కు సంబంధించిన భూ ఒప్పందం రద్దు చేసుకోమని లేదా అప్పీలుదారుకు రూ. 1,00,00,000/- (అక్షరాల కోటి రూపాయలు) చెల్లించమని బెదిరించినట్లు గా వారు దానికి ఒప్పుకోనట్లుగా ఆరోపించారు. బాధితుడ్ని బెదిరించినట్లుగానిందితుడు నెం.1 పై ఆరోపణ జరిగింది. బలవంతముగా తీసుకునే నిందితుడు నెం.1 యొక్క యోచనకు అనుగుణంగా బాధితుడిపై దౌర్జన్యం చేయటంలో మరియు బెదిరించటంలో అప్పీలుదారుయొక్క పాత్ర ఉంది.

వ్యవస్థీకృత నేరాలు నిధుల నుండి సంపాదించిన ఆస్థులను కలిగి ఉన్నాడని ఆరోపించారు. అంతేగాక, నగరంలో బాధితుడు నుండి మొత్తం (క్తాలు) బలవంతంగా వసూలు చేయటంలో అప్పీలుదారు ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు మరియు నేర సిండికేటు కార్యకాలపాలకు సహకరించే

సమాచారాన్ని చెరవేసేవాడిని, తద్వారా ముఠా చర్యలను ప్రేరేపించేవాడని విచారణలో వెల్లడైనట్లు ఆరోపించారు.

అప్పీలుదారు తరపున వాదనలు :

4. అప్పీలుదారు తరపున ప్రాజ్ఞ న్యాయవాది వాదిస్తూ, అతనిపై ఉన్న ఎనిమిది ఇతర ఎఫ్.ఐ.ఆర్. లలో చార్జిషీట్లు దాఖలు చేసారని, వాటిల్లో ఏడు 2015 సంవత్సరంకంటే ముందువని 1 ఇంకోటి 2019 సంవత్సర నాటిదన్నారు. ప్రస్తుత యఫ్.ఐ.ఆర్. లోని సెక్షన్లు పరిశీలిస్తే, అవి వ్యవస్థీకృత నేరానికి సంబంధించి అతని ప్రమేయమేమి లేదన్నారు. అందువల్ల, ఎటువంటి ఆధారం లేకుండానే అతన్ని ఈ కేసులో నిందితుడిగా చేర్చారన్నారు.

5. ప్రాజ్ఞ న్యాయవాది తమ తరపున వాదనలు వినిపిస్తూ, ఎఫ్.ఐ.ఆర్ లోని అభియోగాల ప్రకారం, అప్పీలు దారు, నిందితుడు నెం.1 కు, ఫిర్యాదికి మరియు భగవాన్ జీ భాయ్ కంజరియా అనేవ్యక్తికిమధ్య టెలిఫోన్ సంభాషణ ఏర్పాటు చేసాడని,ఫిర్యాది ఆ భూ ఒప్పందం చేసుకోలేదని లేదా బలవంతంగా రూ.1,00,00,000/- (అక్షరాల కోటి రూపాయలు) చేలిన్చలేదని, అందువల్ల అప్పీలుదారు, నిందితుడు నేం. 1 తో కలిసీ కుట్రపన్ని ఆరుగురు వ్యక్తులను ఫిర్యాది ఇంటికి పంపాడని మరియు వారు మూడు రౌండ్ల బులేట్లతో కాల్పులు జరిపారని ఉందన్నారు. కాని ఆ అభియోగం తప్పని ప్రాజ్ఞ న్యాయవాది వాదించారు. పోలీసులకు ఫిర్యాది చేసిన నలుగురు వ్యక్తులు, ఎఫ్ ఐ ఆర్ దాఖలు చేసిన మరునాడే, అప్పిలుదారు, నిందితుడు నేం . 1 కు ఎటువంటి టెలిఫోన్ కాల్ చేయలేదని చెప్పరని వాదించారు.

ప్రాజ్ఞ న్యాయవాది, ఈ న్యాయస్తానం యొక్క దృష్టికి, గుజరాత్ రాష్ట్రం వర్సెస్ సందీప్ ఓం ప్రకాష్ గుప్త 2022 ఎస్. సీ.సీ ఆన్లైన్ ఎస్. సీ 1727 ది 15.12.2022 , పేరా నేం . 49, 56 మరియు 57, మహారాష్ట్ర రాష్ట్రం వర్సస్ శివ అలియాస్ శివాజి రామాజీ సోనావానే (2015) 14 ఎస్. సీ.సీ 272 లో చెప్పబడిన అంశమైన '' వ్యవస్టికృత నేరం '' యొక్క రక్షణ, గడిచిన పదేళ్ళ కాలంలో ఒక్కటీ కంటే

ఎక్కువ చార్జిషీట్ లలో ఒక సంఘటన అయినా సరే చట్ట వ్యతిరేక కార్యకలాపాల కొనసాగింపు దిశగా ఉండాలని ద్రువికరించిందన్నరు.

6. ప్రస్తుత కేసు కంటే ముందు అప్పీలుదారుడు పై దాఖలైంది. 14.11.2019 అనగా , గుజరాత్ రాష్ట్రం లోజి.సి.టి.ఓ సి చట్టం అమలు కాక మునుపుదన్నారు (ఎందుకంటే గుజరాత్ రాష్ట్రంలో, జి.సీ. టీఓసి చట్టం 01-12-2019 నుండి అమల్లోకి వచ్చింది). ప్రాజ్ఞ న్యాయవాది వాదిస్తూ మొత్తం పదహారు మంది నిందితుల్లో, నలుగురు నిందితులు పరారిలో ఉన్నారు, పన్నెండు మంది నిందితులపై చార్జి షీటు దాఖలైందని వారిలో ఆరుగురు బెయిల్ పై ఉన్నారన్నారు. అందువల్ల సమానత్వ ప్రాదిపదికపై అప్పీలుదారుకు కూడ బెయిల్ మంజూరు చేయాలన్నారు.

ప్రతివాది రాష్ట్రం తరఫున వాదనలు :

7. రాష్ట్రం తరఫున, ప్రాజ్ఞ అడిషినల్ సొలిసిటర్ జనరల్ ఇఫ్ ఇండియా శ్రీ. ఎస్. వి. రాజు వాదిస్తూ, అప్పీలుదారు -నిందితుడికి, నిందితుడు నెం.1 జయసుఖ్ ఎలియాస్ జయేష్ ముల్జీభాయ్ రన్ పారా (పటేల్) తో చాల దగ్గర సంబంధాలున్నాయన్నారు. శ్రీ రాజు వాదిస్తూ అప్పీలుదారు నిందితుడు నెం.1 జయసున్ ఎలియాస్ జయేష్ ముల్జీభాయ్ రన్ పారా (పటేల్) తో 2015 మునిసిపల్ ఎన్నికలప్పటినుండి బాగ దగ్గరయ్యాడని మరియు పటేల్ రిజర్వేషన్ ఉద్యమ అల్లర్లలో నిందితుడని వాదించారు. అప్పీలు దారుపై ప్రస్తుత కేసు కాకుండా, ఎనిమిది ఇతర కేసులు నమోదయ్యాయని మరియు సర్వే నెం.961కి సంబంధించి భూ ఒప్పందం రద్దయిందనే తప్పుడు ప్రచారం చేస్తూ అధికారుల పై ఒత్తిడి తీసుకొచ్చాడని, కాని అతని ప్రయత్నాలు విఫలమైనప్పుడు, సాక్ష్యులను భూ ఒప్పందం రద్దు చేసుకోమని దౌర్జన్యం చేసి, బెదిరించారన్నారు. అప్పీలుదారు ది. 01.11.2019 నాడు నిందితుడు నెం.1 మరియు పి.డబ్ల్యూ.5 మరియు 6, ఇతర్లకు ఒక సమావేశం ఏర్పాటు చేసారని మరియు బలవంతంగా తీసుకోబడే సొమ్ము ముట్టకపోవటంతో, ఇంకో

సమావేశంలో, వ్యవస్థీకృత నేర సిండికేటు సభ్యులకు రూ.2,19,00,000/- (అక్షరాల రెండు కోట్ల, పంతొమ్మిది లక్షలు) ముట్టాయన్నారు. అప్పీలుదారు అరెస్ట్ తర్వాత, అతని కొడుకు మళ్ళీ ది.20.02.2012 నాడు పి.డబ్ల్యూ. - 5 మరియు నిందితుడు నెం.1 కి ఒక కాల్ ఏర్పాటు చేసి, రూ. 25,00,000/- (అక్షరాల పాతిక లక్షలు)ముట్టేలా చేసాడన్నారు. అప్పీలుదారు యొక్క పాత్ర గురించి వివరించి రక్షిత సాక్ష్యులుఈ నేరం (రాలు) గురించి వారి యొక్క వాంగ్మూలాలు నమోదయ్యాక, న్యాయస్థానం వారి యొక్క బెయిల్ మంజూరు అభ్యర్థన గురించి యోచించచ్చన్నారు . అంతేకాకుండా , ఆరుగురు సహనిందితుల్లో , ఐదుగురు ఉపేక్ష – బెయిల్ పొందాడన్నారు.

<u>విశ్లేషణ, తర్కం మరియు ముగింపు</u> :

8. ఇరుపక్షాల వాదనలు విన్నాక, ఈ న్యాయస్థానం ఈ కేసుకు జీ.సీ.ఓ.టీ.సీ చట్టం వర్తిస్తుందా లేదా అనే న్యాయపరమైన అంశంలోకి వెళ్ళదలుచుకోవటంలేదు, ఎందుకంటే ప్రస్తుత అప్పీలు కేవలం న్యాయ విచారణ సమయంలో బెయిల్ మంజూరుకై ధరఖాస్తు చేయటం జరిగింది కాబట్టి.

9. అప్పీలుదారుపై ప్రధమ దృష్ట్యా నమ్మదగు వాదము ప్రకారం, ఏ విధమైన ఆధారం లేవనుకుంటే, మరే ఇతర కేసులు లేకపోతే, ఈ న్యాయస్థానం అతని అభ్యర్థన మన్నించి ఉండేది, కాని అతని పాత్రను దృష్టిలో ఉంచుకొని, ప్రస్తుతానికి మా వివేచనను అతని పట్ల చూపలేము. వివేచన గురించి మాట్లాడేటప్పుడు, మా మనసులో, గుడికంటి నరసింహులు వర్సెస్ పబ్లిక్ ప్రాసిక్యూటర్,(1978) ఎస్.సీ.సీ 240 లో ''న్యాయవివేచన'' గురించి వివరించిన విధంగా:

> 3. బెయిల్ విషయంలో, న్యాయవివేచనం అంటే ఏమిటి? బెంజమిన్ కార్డజో గారి హుందా మాటల్లో (నేచర్ ఆఫ్ జుడిషియల్ ప్రాసెస్ – ఏల్ విశ్వవిద్యాలయం ప్రెస్ (1921):
>
> ''న్యాయమూర్తి స్వేచ్చగా ఉన్నప్పటికీ, పూర్తి స్వేచ్చగా ఉన్నట్లు కాదు. వారు తమ ఆనందం కోసం వినూత్నంగా ప్రవర్తించలేరు . వారు మంచికొసమో లేక అందం కోసమో తమ ఇష్టానుసారంగా , సాహసాలు చేయ లేరు. వారు అంకిత భావాలతో స్ఫూర్తి కలిగి ఉండాలి.

వారు అకస్మాత్తుగా కలిగే అస్పష్టమైన, క్రమబద్ధం కాని భావనలకు లొంగిపోరాదు. వారు తమ వివేచనాన్ని సాంప్రదాయ బద్ధంగా, సాదృశ్యపరంగా, వ్యవస్థ పట్ల క్రమ శిక్షణతో , ''సామాజిక జీవితం యొక్క ప్రాధమిక ఆవశ్యకతలు ''కలిగి యుండాలి మన:సాక్షికి తగినంత విస్తృతమైన వివేచనకు రంగం మిగిలి ఉంది''.

లార్డ్ కార్డన్ యొక్క పదునైన మాటలు మనకు చాల ఉపయోగంగా ఉంటాయి. [1. బోవు, లాడిక్ట్, రాల్స్ III రివిషన్ పేజీ 885 – జుడీషియల్ డిస్క్రి షన్ - ఉటంకించబడిన – నేషనల్ కాలేజీ ఆఫ్ ది స్టేట్ జుడీషియారీ, రానో , నివెడా పేజీ 14], ''న్యాయమూరి యొక్క వివేచన, నిరంకుశ చట్టం వంటిది; అది ఎప్పుడూ తెలియనిది , వేరువేరు వ్యక్తులకు వేరుగా ఉంటుంది, అది యాదృచ్చికమైనది, ఇది సంఘటనము, ప్రవృత్తి మరియు అభిరుచిపై ఆధార పడి ఉంటుంది . అన్నింటి కంటే ముఖ్యంగా ఇది చాల క్లిష్టమైనది, అధమంగా, ఇది ఒక వ్యసనము, తప్పిదం మరియు మానవ స్వభావం బాధ్యత వహించే ఒక ఉద్రేకము---''

4. కొంతమంది న్యాయ విజ్ఞాన వేత్తలు ''న్యాయ వివేచన అనే పదాన్ని ఒక అపప్రయోగముగా పరిగణించారు. ఏది ఏమైనప్పటికీ వివేచనాధికారం మన న్యాయ వ్యవస్థలో ఒక వ్యక్తపరచలేని, తప్పించుకోలేని ఒక నిశబ్ద ఆదేశం మరియు దానిని ఉపయోగించేవారు, అది న్యాయస్థానానికి వర్తింపచేసినప్పుడు, అది చట్టం ద్వారా మార్గ నిర్దేశం చేయబడిన వివేచన గా గుర్తించుకోవాలి. అది నియమం ద్వారా పరిపాలించబడాలి, హాస్యానికి కాదు, అది నిరంకుశమైనదిగా, ఆస్పష్టమైనదిగా, చపలచిత్తమైనదిగా ఉండరాదు కాని చట్టబద్ధంగా మరియు క్రమబద్ధంగా ఉండాలి.

ఒక న్యాయమూర్తి వివేచన కోసం అర్థించటమంటే అది అతని యొక్క మనః సాక్షికి చేసిన అభ్యర్థన ఆ వివేచనను , స్థిరపరిచిన న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా కాకుండా, దానికి అనుగుణంగా ఉపయోగించాలి [జుడీషియల్ డిస్క్రిషన్ (అందులోనే పేజీ 33]

10. మొత్తం పన్నెండు మంది నిందితులపై చార్జిషీటు దాఖలు చేయగా ఆరుగురి సహనిందితులకు బెయిల్ మంజూరు కాలేదు, ఐదుగురు ఉపేక్ష –బెయిల్ ప్రయోజనం పొందారు, ఒక్కరు మాత్రమే సాధారణ పొందారన్న విషయం పరిగణలోకి తీసుకొని, న్యాయస్థానం జోక్యం చేసుకోదలచుకోలేదు. మేము సాక్షుల యొక్క అభియోగాలను వాంగ్మూలాలను కూడ పరిగణలోకి తీసుకొని నిర్ణయం తీసుకున్నాం . నిరంజన్ సింగ్ వర్సెస్ రాజారామ్ ఖరోటే(1980) 2 ఎస్.సీ. సీ 559 లో ఈ న్యాయస్థానం ఇలా అవలోకనం చేసింది:

> "3. . . . . బెయిల్ మంజూరు ధరఖాస్తులో ఉత్తర్వులు ఇచ్చేటప్పుడు, సాక్ష్యాలను , దస్తావేజులను వివరంగా మరియు సుదీర్ఘంగా పరిశీలించటాన్ని నివారించాలి. తమకు అన్యాయం జరిగింది ఏ పక్షము అభిప్రాయపడకూడదు. ప్రధమ దృష్ట్యా నమ్మదగు వాదము ఉందని సంతృప్తి చెందటం అవసరమే కాని కేసు యొక్క సమగ్రమైన పరిశీలనతో సమానం కాదు.
>
> (ఉద్ఘాటించబడినది)

11. వికాస్ పాండురంగ్ పవార్ వర్సెస్ మహారాష్ట్ర రాష్ట్రం, (2012) 8 ఎస్.సీ.సీ 795 లో ఈ న్యాయస్థానం ఇలా అభిప్రాయపడింది ".. అంతే కాకుండా బెయిల్ మంజూరు దరఖాస్తులు పరిశీలించేటప్పుడు, సాక్ష్యాలను మరియు రికార్డులలోని ఇతర అంశాలను పరిశీలించే పరిధి చాల పరిమితమైనది . రికార్డులలోని అంశాలను విమర్శనాత్మకంగా న్యాయస్థానం పరిశీలించరాదన్నారు.."

12. సమార్హతకు సంబంధించినంత వరకు మనం, రమేష్ భవన్ రాథోడ్ వర్సెస్ విషన్ భాయ్ హీరా భాయ్ మఖ్ వానా (కోలి) , 2021 6 ఎస్. సీ. సీ 230 లో అవలోకనం చేసిన విషయాలను మననం చేసుకోవాలి"26 బెయిల్ మంజూరు చేసేటప్పుడు సమార్హత సంబంధించినంత వరకు నిందితుడి యొక్క పాత్ర పై ద్రుష్టి పెట్టాలి. వేరే నిందితుడికి బెయిల్ మంజూరు అయిందనే

ఆయుధాన్ని, అదే కేసులో వేరే వ్యక్తికీ సమార్థతగా నిర్ణయించలేరు. సమార్థత గురించి నిర్ణయం తీసుకునేటప్పుడు, జరిగిన సంఘటనలో నిందితుడి యొక్క స్థానం, మరియు బాధితులతో ఉన్న సంబందం చాల ముఖ్యమైన పాత్ర వహిస్తాయి. హైకోర్ట్ సమార్థత పై సరళమైన ముల్యాంకనం పైన చెప్పిన విధంగా ముందుకు వెళ్లింది, కాని అది చట్ట పరంగా ప్రోగు చేయలేదు."

(ఉద్ధటించబడినది)

13. కేసు యొక్కవాస్తవపరిస్థితులు పరిశీలించాక, ఈ దశలో అప్పీలుదారు పెట్టుకున్నబెయిల్ మంజూరు అర్జిను న్యాయస్తానంఅనుమతించదలచుకోవటం లేదు. అందువల్లబెయిల్ మంజూరు అర్జినితిరస్కరిస్తున్నాం.

14. అయినప్పటికి, రక్షితసాక్షులవాంగ్మూలాలు పూర్తి ఆయ్యక,అప్పీలుదారుయొక్క బెయిల్మంజూరు దరఖాస్తు పరిగణనలోకితీసుకోవాలనిగుజరాత్ రాష్ట్రము తరపున విన్నవించారు. ఈ తరుణంలో, ప్రాజ్ఞ అదనపుసొలిసిటర్జనరల్, రక్షితసాక్షుల యొక్క వాంగ్మూలాలు నమోదు చేయడానికి ఆరు నెలల గడువు కావాలని అర్దించారు.

15.ఈనేపథ్యంలోరక్షితసాక్షులయొక్కవాంగ్మూలాలునమోదుపూర్తయినతర్వాతఅప్పీలుదారుడికి ఒక వేళ సలహా ఇస్తే, తన బెయిలు మంజూరు వీన్నపానీ పునరుద్ధరించుకునేస్వేచ్ఛను కల్పిస్తునాం.

16.పైన చెప్పిన విధంగా స్వేచ్ఛను కల్పిస్తూ, అప్పీలునుపరిష్కరింటమైనది. మిగిలిన ఉన్న దరఖాస్తు(లు) ఇంకేమైనా ఉంటె, అవి రికార్డులకు పరిమితమవుతాయి..

అప్పీలునుపరిష్కరింటమైనది.

నిధి జైన్

(సహకరించినవారు : రాఖి ఎల్. సి. ఆర్. ఏ)